ప్రజాశక్తి
ఆదివారం 19 మార్చి 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నేడే క్రికెట్ సంబరం

- భారత్, ఆసీస్ మధ్య రెండో వన్డే మ్యాచ్
- పొంచి ఉన్న వర్షం ముప్పు
- నగరానికి చేరుకున్న క్రికెటర్లు
- స్టేడియం సమీప ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు



పిఎం.పాలెంలోని క్రికెట్ స్టేడియం, ఇన్‌సెట్లో విశాఖ చేరుకున్న స్టార్ క్రికెటర్ కోహ్లీ

ప్రజాశక్తి - పిఎం.పాలెం, ఎంవిపి కాలనీ, కలెక్టరేట్ విలేకరులు

విశాఖ.. క్రికెట్ క్రీడా సంబరానికి సిద్ధమైంది. ఇండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య విశాఖపట్నంలోని ఎసిఎ - విడిసిఎ డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరుగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. అయితే, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. శనివారం స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. ఆకాశం మేఘావృతమై ఉంది. భారీ వర్షాలకు అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో క్రీడాభిమానుల్లో కొంత ఆందోళన నెలకొంది. వరుణుడు కరుణించి మ్యాచ్ జరగాలని వారంతా కోరుకుంటున్నారు. మరోపక్క మొదటి మ్యాచ్ ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం భారత్, ఆస్ట్రేలియా జట్లు ముంబయి నుంచి విశాఖకు చేరుకున్నాయి. వారు విశాఖలో అడుగుపెట్టే సమయానికి వర్షం స్వాగతం పలికింది. ఇరు జట్లూ విమానాశ్రయం నుంచి వారికి బస ఏర్పాటు చేసిన రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకున్నాయి.

పటిష్ట ఏర్పాట్లు

ఈ వన్డే క్రికెట్ మ్యాచ్‌నకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 1:30 నుంచి రాత్రి 10:30 వరకు మ్యాచ్ జరుగనుంది. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి వర్షం తగ్గుముఖం పడుతుందన్న ఆశాభావాన్ని క్రీడాభిమానులు వెలుబుచ్చుతున్నారు. ఎంతటి పెద్ద వర్షం పడినా అరగంటలో మైదానంలోని వర్షం నీరు పోయేలా అండర్ గ్రౌండ్ డ్రైన్ సిస్టమ్ ఇక్కడ ఉండటాన్ని విశేషంగా చెప్పుకోవొచ్చు. 28 వేల మంది సామర్థ్యం కలిగిన ఈ స్టేడియం మొత్తం క్రీడాభిమానులతో నిండిపోనుంది. ఇప్పటికే టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మ్యాచ్ నేపథ్యంలో మిగతా 2లో..

మాట్లాడుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

జగన్‌కు పట్టభద్రుల జెల్ల

టిడిపి మాజీ మంత్రులు గంటా, బండారు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : 'రాష్ట్రంలో అభివృద్ధి మెథడ్‌లో పాలన సాగలేదు. డిస్ట్రక్షన్ మోడల్‌లో సాగింది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు జగన్మోహన్ రెడ్డిని నమ్మలేదు. వైసిపి అభ్యర్థిని ఓడించారు' అని టిడిపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు జరిగిన పలు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి గెలుపొందారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం వైసిపి అగ్రనేతలను మోహరించి, అనేక అక్రమాలకు పాల్పడినప్పటికీ పట్టభద్రులు వారిని నమ్మలేదన్నారు. ఈ ఎన్నికలను తాము సెమీ ఫైనల్‌గా భావించామన్నారు. సమిష్టి కృషితో విజయం సాధించామన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాజధాని పేరుతో మోసగించి, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి, లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మాటలను పట్టభద్రులు నమ్మలేదని, అందుకే జగన్‌కు జెల్ల కొట్టారని ఎద్దేవా చేశారు. పార్టీ మిగతా 2లో..

సుందరీకరణ పనులు త్వరగా పూర్తిచేయాలి

వార్త 4లో..

వేతన సవరణకు మోకాళ్లపై నిరసన

వార్త 4లో..

రైతును ముంచిన కావేరీ సీడ్స్

వార్త 3లో..

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదు

దీక్షల్లో కూర్చున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మి వేస్తామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మార్చుకోవాలని, ఈ కర్మాగారాన్ని యధావిధిగా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 714వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు జగదాంబ జోన్ నాయకులు, కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటన చేసినప్పటి నుంచీ కేంద్రం చర్యను వ్యతిరేకిస్తూ రెండేళ్లుగా పోరాటం సాగుతోందని తెలిపారు. ఆ కారణం వల్లే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్సీని డిపాజిట్ లేకుండా ఓడించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోవాలన్నారు. లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ నాయకులు ఎం.సుబ్బారావు, కె.నర్సింగరావు, సంతోష్ కుమార్, డి.రామారావు, విజయ, అనిల్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సూరప్పుడు పాల్గొన్నారు.

మండలి ఫలితాల్లో..

ఉత్తరాంధ్ర సమస్యల అజెండా ఎంత ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'రాజకీయాలు క్రమబద్ధంగా సంస్థాగతం చేసిన విద్వేషాలు' అంటూ చాటిచెప్పిన ప్రష్యన్ రాజనీతివేత్త బిస్మార్క్ మాటలు నిజం కాకుండా పోలేదనడానికి ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలే తార్కాణం. ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబాటు నివారణకు ఆర్థిక ప్యాకేజీ, లక్షల ఎకరాలకు సాగునీరందించగలిగే సుజల స్రవంతి, వేల మంది కార్మికులు ఆధారపడే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రెండేళ్లుగా పోరాడుతున్న కార్మికుల పక్షాన నిలబడాలనే ప్రధాన సమస్యలేవీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్దగా అజెండా కాలేదన్నది తెలుస్తోంది. స్థానిక పరిస్థితులు, రాజకీయ పార్టీలు బలపరిచిన వ్యక్తులు, సామాజిక తరగతులు, డబ్బు పంపకాలు చుట్టూ ఈ ఎన్నికలు తిరిగాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అజెండా ప్రాతిపదికగా ఒక్క ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ మాత్రమే ముందుకెళ్లారు. ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధిపై స్పష్టతతో కూడిన ప్రచారం చేశారు. వైసిపి, టిడిపి, బిజెపిలు మాయమాటలకే

పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్న కేంద్రంలోని బిజెపికి, ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి పివిఎన్.మాధవ్‌కు డిపాజిట్ లేకుండా పట్టభద్రులు చేశారు.

వైసిపి వ్యతిరేక ప్రచారం టిడిపికి కలిసొచ్చిందా ?

టిడిపి, జనసేన పార్టీలు ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం టిడిపికి కొంత కలిసొచ్చింది. విశాఖలో భూ కబ్జాలకు వైసిపి పాల్పడుతోందని, రుషికొండ ధ్వంసం వంటి అంశాలూ అంతర్గతంగా ఓటర్లపై పనిచేశాయన్నది తాజాగా చర్చ సాగుతోంది. విశాఖ కేంద్రంగా వైసిపి సర్కారు ఇటీవల నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ప్రభావం కూడా ఈ ఎన్నికపై లేదనే చెప్పొచ్చు. రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, మంత్రులు చేసిన ప్రకటనల ప్రభావం కూడా కానరాలేదు. ఇవి సెమీ ఫైనల్స్ అంటూ వీరంతా చేసిన ప్రసంగాలకు ఈ ఫలితం అడ్డుకట్ట వేసింది. టీచర్లు, ఉద్యోగులను జగన్ సర్కారు నిర్లక్ష్యం చేస్తూ సంక్షేమం పేరుతో పథకాలకు నగదు బదిలీ చేస్తూ తమ జీతాలు, డిఎలను ఎగ్గొట్టేందుకు రాష్ట్ర మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నేడే క్రికెట్ సంబరం

ప్రత్నామ్నాయ రోడ్డు మార్గాలను అధికారులు సూచించారు. మ్యాచ్‌తో సంబంధం లేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ వన్డే మ్యాచ్ ఆదివారం పడటంతో ప్రేక్షకుల తాకిడి కూడా ఎక్కువగానే ఉండనుంది. ఈ నేపథ్యంలో ఎటువంటి అపశృతులూ దొర్లకుండా స్టేడియం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. స్టేడియంలోని అన్ని గేట్ల వద్దా ఎసిపి స్థాయి అధికారులను నియమించారు. అంతర్జాతీయ మ్యాచ్ కావడంతో మూడంచెల భద్రతను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుమారు రెండు వేల మంది అధికారులు, సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లులో ఉన్నారు. మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు సరైన టికెట్లు లేదా ఎంట్రీ పాస్ కలిగి ఉండాలని, నిర్దేశించిన గేట్ల ద్వారా రెండు గంటల ముందుగా స్టేడియంలోకి ప్రవేశించాలని పోలీసు అధికారులు తెలిపారు.

ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

క్రికెట్ స్టేడియానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలరాజు మీడియాకు తెలిపారు. ఒహెచ్‌పిఒ 25 పి, 25 డి, 25 ఇ, రైల్వే స్టేషన్ 25 ఆర్, 25 జె, ఆర్‌కె బీచ్ 25 ఎం ప్రాంతాల నుంచి క్రికెట్ స్టేడియానికి వయా హనుమంతవాక, జోడుగుళ్లపాలెం, ఐటి సెజ్, లా కాలేజీ మీదుగా బస్సులు నడపనున్నట్లు తెలిపారు. అలాగే కూర్మన్నపాలెం, పాత గాజువాక, ఎన్‌ఎడి, ఆర్‌టిసి కాంప్లెక్స్‌ల నుంచి వచ్చే ప్రయాణికులు ఐటి సెజ్ దగ్గర దిగి అక్కడున్న స్పెషల్ బస్సుల ద్వారా క్రికెట్ స్టేడియానికి చేరుకోవొచ్చన్నారు. క్రికెట్ మ్యాచ్ పూర్తయిన తరువాత స్టేడియం నుంచి క్రీడాభిమానులు బయలుదేరి వారి ప్రాంతాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగన్‌కు పట్టభద్రుల జెల్ల

విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ రాజధాని అంటూ వైసిపి అగ్ర నాయకులు వేల కోట్ల విలువైన భూములను స్వాహా చేశారని ఆరోపించారు. అదానీకి సైతం అప్పగించారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడే ప్రయత్నం జగన్ చేయలేదని విమర్శించారు. వీటన్నింటినీ గుర్తించి పట్టభద్రులు జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ మూడు ముక్కలను పట్టభద్రులు తిరస్కరించారని చెప్పారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఘోర పరాజయం పొందినందున ఉత్తరాంధ్రలోని వైసిపి మంత్రులు, అసెంబ్లీ స్పీకరు తమ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను శాసన మండలిలో ప్రస్తావిస్తానని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సమస్యల అజెండా ఎంత ?

ప్రభుత్వం చేసిన ప్రయత్నాలపైనా పట్టభద్రులు ఓటు ద్వారా స్పందించారన్నదే రూఢీ అవుతోంది. జనరల్ ఎన్నికల్లో ఏ అంశాలైతే ఓటర్లను ప్రభావం చేస్తాయో ఈ ఎన్నికల్లోనూ మేధావులు, విజ్ఞులైన పట్టభద్రులపైనా అవే ప్రభావం చూపాయి. అభ్యర్థుల ఎంపిక కూడా సామాజిక తరగతుల ఓటింగ్ ప్రకారమే ప్రధాన పార్టీల నడుమ జరిగింది. వైసిపి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న సీతంరాజు సుధాకర్‌ను, తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్రలో ప్రభావం చూపించగలిగే సామాజిక తరగతి కాపుల నుంచి వేపాడ చిరంజీవిరావును బరిలోకి దించాయి. అధికార వైసిపి అంచనాలకు అందని రీతిలో తెలుగుదేశం పార్టీ 'పోల్ మేనేజిమెంట్' చేపట్టిందన్నది స్పష్టమవుతోంది.

టిడిపిలో కీలకపాత్ర పోషించిన 'ఇద్దరే ఇద్దరు'

ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల యాజమాన్యాలను ఐక్యం చేసేందుకు ఆయా అసోసియేషన్లకు డబ్బు పంపిణీలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ కీలకపాత్ర పోషించారు. గంటా కాపు కులానికి చెందిన వారు కావడంతో టిడిపి అధిష్టానం వద్ద వేపాడ చిరంజీవిరావు (ఎకానమీ చిరంజీవి)ని ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి సూచిస్తూ గెలుపుకోసం కృషిచేశారు. మరోపక్క 'పోల్ మేనేజిమెంట్'లో అధికార పార్టీ వైఫల్యం చెందింది. తెలుగుదేశం పార్టీ మాదిరిగా పట్టభద్రుల ఓట్లను రాబట్టేందుకు అంతర్గతంగా ఈ వ్యవహారాలను చక్కబెట్టే అనుభవం గంటా, నారాయణ మాదిరిగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి నేతలెవ్వరూ చేయలేకపోయారు. అలా చేయగల నాయకుడైన మంత్రి బొత్స సత్యనారాయణ ఆ పనిచేయలేదు. విజయసాయిరెడ్డి చేసే సత్తా ఉన్నా ఆయన్ని ఈ ప్రాంతం నుంచి పార్టీ అధిష్టానం తప్పించిందన్నది వైసిపి శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. అంతేగాక వాలంటీర్ల ద్వారా పట్టభద్రులకు డబ్బులు పంచుతూ పట్టుబడడం, ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలతో ప్రైవేట్ హోటల్‌లో సమావేశం నిర్వహించి ప్రజాసంఘాలు, మీడియాకు దొరికిపోవడం కూడా వైసిపిని నైతికంగా దెబ్బతీశాయి.

ఘనంగా జర్నలిస్టుల ఉగాది సంబరాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజాసేవతోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. విశాఖ వెబ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త ఎస్‌కె.రత్నం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మూల వెంకటరావు, ఎబి గ్రూప్ ఛైర్మన్, ఛారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎంఎస్.స్వరూప్‌లను సేవా స్ఫూర్తి పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, విశాఖ వెబ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, కార్యదర్శి ఎ.రామ్మోహన్, ఉపాధ్యక్షులు పి.సతీష్, సూర్యనారాయణ, సత్య, మహాలక్ష్మి, సన్నీ, అనిల్, శివ, శ్రీకాంత్, సనరా వంశీ పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన..

సమాజానికి దిక్సూచిగా ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి తమ సంస్థ అండగా నిలుస్తుందని వర్థమాన సినీ నటుడు కంచర్ల ఉపేంద్ర హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సహకారంతో తాము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉగాది సంబరాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని అవసరమైన వారికి తమ సంస్థ సహకారం అందిస్తున్నామని ఆయన చెప్పారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

ప్రాథమిక విద్యకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యకు తగిన నిధులు కేటాయించాలని రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ నరవ ప్రకాశరావు ఓ ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా రంగానికి తగిన నిధులు ఇంకా కేటాయించవలసిన అవసరం ఉందన్నారు.

దస్తావేజులు పొయినవి

1.కొల్లి కిరణ్‌కుమార్, 2. పొసాని శాంతి పేరున ఇది వరకు కృష్ణాజిల్లా, ఇప్పుడు ఏలూరు జిల్లా మండవల్లి రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిష్టర్ అయిన ఖాతా నెంబర్ 533లో గల 10.21 ఎకరాల భూమి ఖాతా నెంబర్: 534లో గల 10.40 ఎకరాల భూమికి సంబంధించిన దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో పొయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది ఫోన్‌నెంబరుకు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాను.

కొల్లి వెంకటేశ్వరరావు,
హెరిటేజ్ అపార్టుమెంట్, ఈస్ట్‌పాయింట్ కాలనీ, విశాఖపట్నం. సెల్:9885404999

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No. 11/2019

Between:
వేగిరాజు వెంకట రామచంద్రరాజు,
S/o. రామరాజు, 40 సం॥లు, హిందూ,
No avocation, డోర్ నెం. 13-39ఎ,
కేశనకుర్రుపాలెం, ఐ.పోలవరం మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
-పిటీషనరు

మరియు

పంపన అర్జునరావు, S/o. Not known, 42 సం॥లు, ఫ్లాట్ నెం. MIG-IIA-170, వుడా కాలనీ, వినాయక్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం జిల్లా. **-6వ రెస్పాండెంటు**

పై నెంబరు పిటీషనరు తనను ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయించుమని కోరుచూ ఇన్సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసినందున, అందుపై మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరగలేదు. కావున మీకు సదరు పిటీషనుపై ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.23-03-2023వ సం॥ తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు
అమలాపురం — అడ్వకేట్, అమలాపురం
15-03-2023 — సెల్:9440063075

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S.No. 322 / 2022

Between:
Makireddy Narasimha Murthy . . . Plaintiff
And:
Bakuru Radha Krishna Raju ... Defendant
To
Defendant :
Bakuru Radha Krishana Raju
S/o. Thavudama Raju, Teacher
R/o. Bakuvu (V), Hukumpeta (M)
Alluri Seetha Rama Raju Dist.

SUIT SUMMONS

యిందలి ప్రతివాది పై దావా ఒ.ఎస్.నెం. 322/2022 పరిహారం నిమిత్తం శ్రీ కోర్టు వారు ఆదేశము ప్రకారం మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించనను, తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయములో మీకు ఎట్టి ఆక్షేపణలు యున్నను. **తే:27-03-2023ది ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో సదరు విషయమై మీ పై పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు అని ఈ **Suit Summons** మూలంగా మీకు తెలియ పర్చడమైనది.

RUTHALA APPARAO
Advocate, 5th Ward
Narsipatnam. Narsipatnam.
Dt. 18-3-2023 Cell : 9849830515

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S.No. 164 / 2022

Between:
Gogineni Someswara Rao . . . Plaintiff
And:
Setti Bhushana Rao and others . . . Defendants
To,
D-1: Setti Bhushana Rao, S/o. Late Nooka Raju, Hindu, aged 56 years, Resident of D.No. 58-22-44, Buchirajupalem, Visakhapatnam-27.
D-2: Gali Hanok, S/o. Devadanam, Hindu, aged 58 years, Resident of D.No. 5-195/1, S.I.G. Nagar, Ramalayam Street, Ravindra Nagar, Old Dairy Farm Post, Visakhapatnam - 40.
D-3: Baday Moses Lumumba, S/o. not known to the Plaintiff, Christian, aged 70 years, Resident of Amba Apartments, C.B.M. Compound, Visakhapatnam.

Whereas the above named plaintiff filed a suit against all of you for permanent injunction amongst other reliefs and all of you are hereby directed to appear before the above mentioned court on **24-04-2023 by 10:30 A.M**. Failing which the matter will be heard and decided ex-parte.

(By order of the court)
Sri. P. VENKATESWARA RAO,
Sri. B.A.RAJU
Sri. A.SHARAD KUMAR,
Advocates, Bheemunipatnam.
Cell : 98496 95844

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A. 174 / 2002 O.S.No. 164 / 2022

Between:
Gogineni Someswara Rao . . . Petitioner
And:
Setti Bhushana Rao and others . . . Respondents
To,
R-1: Setti Bhushana Rao, S/o. Late Nooka Raju, Hindu, aged 56 years, Resident of D.No. 58-22-44, Buchirajupalem, Visakhapatnam-27.
R-2: Gali Hanok, S/o. Devadanam, Hindu, aged 58 years, Resident of D.No. 5-195/1, S.I.G. Nagar, Ramalayam Street, Ravindra Nagar, Old Dairy Farm Post, Visakhapatnam - 40.
R-3: Baday Moses Lumumba, S/o. not known to the Petitioner, Christian, aged 70 years, Resident of Amba Apartments, C.B.M. Compound, Visakhapatnam.

Whereas the above named petitioner filed a petition against all of you for permanent injunction amongst other reliefs and all of you are hereby directed to appear before the above mentioned court on **24-04-2023 by 10:30 A.M**. Failing which the matter will be heard and decided ex-parte.

(By order of the court)
Sri. P. VENKATESWARA RAO,
Sri. B.A.RAJU
Sri. A.SHARAD KUMAR,
Advocates, Bheemunipatnam.
Cell : 98496 95844

IN THE HON'BLE COURT OF III ADDL. JUNIOR CIVIL JUDGE, AT: ANAKAPALLI
I.A.203/2021 in O.S.367/2021
O.S.367/2021

Between:
Bollu Chittibabu ...Petitioner/Plaintiff
And:
Reddy Satyanarayana & 2 others ...Respondents/Defendants

NOTICE

To,
Respondent/Defendant No:3
Reddy Srinivas,
father's name not known to the plaintiff, Hindu, aged about 42 years, R/at Quarter No. 238/D, Sector-8, Ukku Nagaram, Steel Plant, Visakhapatnam

Whereas, the petitioner/plaintiff here in above filed the aforesaid suit and I.A.203/2021 in the said suit against you and others, seeking permanent injunction and other reliefs. Whereas, it is found to the satisfaction of the Hon'ble Court that you i.e., the 3rd respondent/defendant have been evading receipt of notice and summons in the above I.A. and the suit, consistently. The above mentioned 3rd respondent/defendant is therefore hereby directed to appear before the Hon'ble III Addl. Junior Civil Judge court at Anakapalli either in person or through an Advocate or duly Authorized agent, in support of your defence to show cause on **28-03-2023** at **10.30 AM** as to why reliefs prayed for should not be granted. TAKE NOTICE that in case of default to appear before the Hon'ble III Addl. Junior Civil Judge court at Anakapalli the I.A. and suit will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
V.SATISH, Advocate
Visakhapatnam, **Cell: 98485 18385.**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM
S.O.P. 4/2023

Between:
Smt. Pasalapudi Gayatridevi & 2 others ...Petitioners
And:
ICICI Bank Ltd., (Demat Services), Rep. by its Manager, having its office at Dwaraka Nagar, Visakhapatnam. ...Respondent

GENERAL NOTICE

Whereas the petitioners filed SOP. 4/2023 for grant of Succession Certificate in their favor for the share lying in the schedule herein under mentioned being available in the Demat Account No. 50794127, of deceased late Pasalapudi Jagadeeswara Rao in ICICI Bank, Dwaraka Nagar Branch, Visakhapatnam and also all the monies held by late Pasalapudi Jagadeeswara Rao in the form of shares as per holding statement.

SCHEDULE

Multiple shares owned by late Pasalapudi Jagadeeswara Rao belongs to different companies worth to a tune of **Rs.52,42,747-90Ps** lying in the Demat account bearing with account No. 50794127, at ICICI Bank, Dwaraka Nagar Branch, Visakhapatnam

The SOP stands posted to **28-03-2023 at 10:30 hrs,** the public are hereby called upon to appear before the above Court at **10:30 A.M.,** on **28-03-2023** either in person or through an Advocate in order to answer the above petition by submitting objections if any by anyone or else it will be construed that there are no objections and the matter will be decided in favor of the above-named petitioners as prayed for.

(By Court Order)
GINJALA VIJAYA KUMAR, Advocate
Visakhapatnam, Cell: 9885400009

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum M.A.C.T, AT: VISAKHAPATNAM
M.O.P. 813/2021

Between:
G. Nirmala & Another ...Petitioners
And:
K. Anantha Rao @ Manmadha Rao & 5 others ...Respondents

NOTICE

To,
Respondent No.1:
Kancharana Anantha Rao @ Manmadha Rao,
S/o. Pentayya, Hindu, aged about 35 years, R/at H.No.5-1/14, Pulaganipalem, Durga Nagar, Kummari Colony, Pendurthi Mandal, Visakhapatnam-531 173.

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **31-03-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **31-03-2023** at **10:30 A.M**. in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M. VENKATA RAMANA,
Advocate, Visakhapatnam,
Cell: 9440334286.

గ్రామ పంచాయతీ కార్యాలయము - రోలుగుంట

రేఖా నెం.06/2023 — **టెండరు నోటీసు** — తేదీ.16-03-2023

విశాఖపట్నం జిల్లా, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామపంచాయితీ 2023-24 సం॥నకు యీ దిగువ నుదహరించిన 1వ షెడ్యూలునందలి ఐటములుకు వివరించిన ప్రకారము గ్రామపంచాయితీకి కావలసిన 09 మంది సిబ్బందిని సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు వాటికి ఎదురుగా చూపబడిన తేదీలలో యీ దిగువ సంతకముదారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. టెండరు దాఖలు చేయువారు ఆయా ఐటములు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించవలెను.

1వ షెడ్యూల్

వ.నెం	టెండరు వివరములు	ధరావత్తు రూ.	టెండర్లు సమయం తేదీ
1.	2023-24 సం॥నకు రోలుగుంట గ్రామపంచాయితీ పరిధిలో ప్రజారోగ్య పారిశుధ్య పనులు నిర్వహణ రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ మరియు వ్యాన్‌డ్రైవర్, ట్రాక్టర్ డ్రైవర్, ఎలక్ట్రిషను పనులు చేయుటకు 09 మంది సిబ్బందిని సప్లయి చేయుటకు	రూ. 1000/-	తేది:25-3-2023 ఉదయం 11-00 గం॥లకు
2.	2023-24 సం॥నకు రోలుగుంట గ్రామపంచాయితీలో రోజువారి మార్కెట్టు ఆశీలు వసూలు హక్కునకు మరియు చెట్ల ఫలసాయం	రూ. 3000/-	తేది:25-3-2023 మధ్యాహ్నం 3.00 గంటలకు

షరతులు: (1) టెండరు మరియు వేలం పాటకు పాల్గొనేవారు ఈ గ్రామ పంచాయితీ టెండరునోటిఫికేషన్ నిర్ణంచిన షరతులకు లోబడి పాల్గొనేవలెను. (2) టెండరు మరియు వేలం పాట వాయిదా వేయుటగాను అనుమతి గాని మరియు తిరస్కరించుట గాని ఈ దిగువ సంతకం తాలుకు మాత్రమే పూర్తి అధికారం కలదు. (3) టెండరు నందు గాని బహిరంగ వేలంగాని పాల్గొనే వారు క్రమశిక్షణతో నడుచుకోవలెను.

సం/- **ఆర్.రవికిరణ్** పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ - రోలుగుంట

రైతును ముంచిన కావేరీ సీడ్స్

- మొక్కజొన్న పంటకు కంకులు రాని వైనం
- పరిశీలించిన వ్యవసాయాధికారులు
- పంట నష్టానికి భరోసా

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

ప్రజాశక్తి-పద్మనాభం : వ్యవసాయ భూమిలో కావేరి బంపర్ రకం మొక్కజొన్న విత్తనాలు వేసి రైతు తీవ్రంగా నష్టపోయాడు. రైతు ఎంతో కష్టపడి మదుపుపెట్టడంతో మొక్కజొన్న పంట ఏపుగా పెరిగింది. పంట ఏపుగా పెరిగినా దానికి కంకులు మాత్రం రాలేదు. దీనిపై సంబంధిత డీలర్‌ను రైతు సంప్రదించాడు. డీలర్ విత్తన కంపెనీతో మాట్లాడితే వారు పట్టించుకోలేదు. పెట్టుబడి పోయి, పంట లేక రైతు దిగులుతో మీడియాను సంప్రదించడంతో వ్యవసాయాధికారులు స్పందించారు. పంటను పరిశీలించి విత్తన డీలర్‌తో మాట్లాడుతున్నారు.

పద్మనాభం మండలంలోని విలాస్‌ఖాన్‌పాలెం గ్రామానికి చెందిన బాయి శ్రీను ఈ ఏడాది రబీ పంటగా మొక్కజొన్న పంటను వేశారు. ఖరీఫ్ వరి పంటను తీసిన తర్వాత 2022 డిసెంబర్ 25న మొక్కజొన్న పంటను వేశారు. సుమారు పది ఎకరాల భూమిలో మొక్కజొన్న పంటను వేశారు. ఇందులో సుమారు 4.30 ఎకరాల్లో కావేరి బంపర్ రకం విత్తనాలు వేశారు. ఈ విత్తనాలను రెడ్డిపల్లి గ్రామంలో వవ్యవసాయశాఖ అనుమతితో ఉన్న డీలర్ వద్ద కొనుగోలు చేశారు. పోలంలో మూడు దుక్కులు దున్ని ఈ విత్తనాలు వేశారు. ఈ విత్తనాలు శతశాతం మొలకెత్తాయి. దీంతో రైతు ఆనందపడ్డాడు. సమయానుకూలంగా ఎరువు వేయడంతో మొక్క ఏపుగా పెరిగింది. ఫిబ్రవరి 10వ తేదీ తరువాత పంటలో తేడాను రైతు గమనించాడు. కావేరి బంపర్ రకం మొక్క చుట్టూ రెండు నుంచి మూడు మొక్కలు ఆదనంగా రావడం, కొత్తగా వచ్చిన మొలక ఏపుగా ఎదుగుతూ, ముందుగా పెరిగిన మొక్కలో ఎదుగుదల ఆగిపోవడం గమనించాడు. విత్తనాలు కొన్న డీలర్ వద్దకు వెళ్లి కావేరి బంపర్ రకం విత్తనం నాణ్యమైనది కాదు అని తెలిపాడు. దీనికి స్పందించిన డీలర్ సంబంధిత కంపెనీ అధికారులతో చర్చించారు. కంపెనీ అధికారులు స్పందించక పోవడంతో డీలరే స్వయంగా పొలంలోకి వచ్చి పంటను పరిశీలించారు. ఈలోగా మరో నెల గడిచింది. ప్రస్తుతం ఈ పంట రైతులు బాసలో మట్ట వేసింది. మొక్కకు సగబాగంలో కంకి రావలసి ఉండగా, చివరి భాగంలో పువ్వు వచ్చిన దగ్గర కంకి రావడం, అది సరిగా ఎదగకపోవడం జరుగుతోంది. మరికొన్ని మొక్కలకు కలువ పువ్వు వలే నాలుగు కంకులు రావడం కనిపిస్తోంది. దీంతో రైతులో మరింత ఆందోళన పెరిగింది. తన కష్టాన్ని రైతు మీడియాకు వివరించాడు. మీడియాలో వచ్చిన కథనాలకు జిల్లా వ్యవసాయశాఖాధికారి కె.అప్పలస్వామి, స్థానిక వ్యవసాయశాఖాధికారి ఎంవిఎస్.చలం శుక్రవారం పంటను పరిశీలించారు. 5 అడుగుల చుట్ట కొలతలో ఉన్న మొక్కలను పరీక్షించారు. ప్రతీ 20 మొక్కల్లో 12 మొక్కలకు కంకులు లేకుండా వింతవింతగా ఉండడాన్ని గమనించారు. డీలర్‌కు వ్యవసాయాధికారులు ఫోన్ చేసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రైతుకు పంట నష్టం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

నేరాలు ఘోరాలు

ఆటో, బైక్ ఢీ : ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ ప్రధాన రహదారిపై శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కుక్క రోడ్డుకు అడ్డంగా రావడంతో ఎదురెదురుగా వస్తున్న ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు...కొయ్యూరు మండలం నుండి గొలుగొండ మండలం అప్పన్నపాలెం గ్రామంకు పెళ్లి చూపులకు వెళ్లి ఆటోలో వస్తుండగా గొలుగొండ పెట్రోల్ బంక్ దిగువున రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. అదే సమయంలో నర్సీపట్నం నుంచి గొలుగొండ వస్తున్న బైక్ ఆటోను ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న రామస్వామి, లక్ష్మి, సాయి, మరో ముగ్గురు, బైక్‌పై ప్రయాణిస్తున్న సాయికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని అత్యవసర వైద్యం కోసం తరలించేందుకు 108 కోసం ప్రయత్నించగా.. గొలుగొండతో పాటు చుట్టుపక్కల ఎక్కడా కూడా అందుబాటులో వాహనాలు లేకుండా పోయాయి. దీంతో ప్రైవేట్ వాహనాల్లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న గాయత్రీ కళాశాల ప్రతినిధులు, మాజీ డిజిపి సాంబశివరావు

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి -పిఎం.పాలెం : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని విశ్రాంత డిజిపి ఎన్.సాంబశివరావు కోరారు. కొమ్మాది సమీపంలో ఉన్న గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలను శనివారం సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల దశలో ప్రతి విద్యార్థీ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని పయనించాలన్నారు. అటువంటి విద్యార్థులకు సమాజంలో వివిధ రంగాలలో భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సుమారు 300 మందికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, సెక్రెటరీ పి.సోమరాజు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎబి.కోటేశ్వరరావు, కళాశాల డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న న్యాయమూర్తులు

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీలక్ష్మీనృసింహస్వామిని పలువురు న్యాయమూర్తుల శనివారం రాత్రి దర్శించుకున్నారు. స్వామిని దర్శించిన వారిలో జస్టిస్ వరహా లక్ష్మీ నరసింహ చక్రవర్తి దంపతులు, జస్టిస్ రఘునందనరావు జస్టిస్ రమేష్ జస్టిస్ రాజశేఖర్, జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్ప స్తంభాన్ని అలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ గోదాదేవి సన్నిధిలోను ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

‘శ్రీచైతన్య’లో ఫేర్ వెల్ వేడుకలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : బక్కన్నపాలెం సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాలలో రీజనల్ ఇన్చార్జ అహ్మద్ అలీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. పదో తరగతి ఫలితాలే విద్యార్థి ప్రతిభకు నాంది పలుకుతాయన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొమ్మాది ప్రిన్సిపల్ భాను గణేష్, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, అకడమిక్ డీన్ ఢిల్లేశ్వరరావు, సి బ్యాచ్ ఇంచార్జ జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకానికి ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన చైతన్య కృష్ణ తేజ రూ.లక్ష చెక్కును, ఆర్‌కె.బీచ్ ప్రాంతానికి చెందిన వెంకటరమణారెడ్డి రూ.1,01,116 డీడీని విరాళంగా అందించారు. విరాళ దాతలకు దేవస్థానం సిబ్బంది స్వామి దర్శనాన్ని కల్పించారు. విరాళం మొత్తానికి బాండును అందజేశారు.

వ్యవసాయ ఉపకరణాలకు దరఖాస్తు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని 22 పంచాయతీల్లో ఉన్న రైతులు 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లుతో పాటు టాక్టర్లకు ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి ఎంవి.చలం పేర్కొన్నారు. వైఎస్ఆర్ యంత్రసేవా పథకం ద్వారా సిహెచ్‌సి గ్రూపు సభ్యులకు అందిస్తారని తెలిపారు. ముందుగా 50 శాతం సొమ్మును బ్యాంకులో జమచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమీపంలో ఉన్న ఆర్‌బికె కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ముగిసిన గీతం ఎక్సలెన్స్ మీట్

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ఆధ్వర్యాన మూడురోజులుగా నిర్వహిస్తున్న గీతం ఎక్సలెన్స్ మీట్ -23 (జెమ్) శనివారంతో ముగిసింది. విద్యార్థుల కేరింతల మధ్య జెమ్ వేదికపై నిర్వంచిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని తాకాయి. జెమ్-23లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు, గీతం ప్రీమియర్ లీగ్ పేరిట నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్ బాల్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. జెమ్-23 వేదికపై విద్యార్థులు ఫ్యాషన్ షో, రాక్ బాండ్, సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఇఒ డి.హర్షవర్ధన్, ఉత్సవ కో-ఆర్డినేటర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు

సదస్సును ప్రారంభిస్తున్న ప్రియాంక

ప్రజాశక్తి -తగరపువలస : ఫార్మసీ రంగంలో అపారంగా ఉపాధి అవకాశాలున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో శనివారం ‘ఎపోథెకె-2 కె 23’ పేరిట ఏర్పాటుచేసిన సదస్సును అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక ప్రారంభించారు. చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ జనరల్ మేనేజర్ వైఎస్.కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫార్మసీ రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూనే అందుకు అనుగుణంగా నైపుణ్యం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. గౌరవ అతిథి, విశాఖ ఐఆర్ఎస్ ఫార్మా డైరెక్టర్ ఐ.రాజ్‌గోపాల్ మాట్లాడుతూ, ఫార్మసీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఎయు ఎఐపిఎస్ విశ్రాంత ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, ఫార్మసీ రంగంలో వస్తున్న మార్పులు, ప్రాధాన్యతను వివరించారు. ఎయు కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఈశ్వర్‌కుమార్ మాట్లాడుతూ, ఎంచుకున్న రంగంలో పట్టు సాధించాలని విద్యార్థులకు స్పష్టం చేశారు. అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబి.వెంకటపతిరాజు, వైస్ ప్రిన్సిపల్ వి.ఉమాశంకర్, అవంతి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, పరిపాలనాధికారి ఎం.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులకు అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక తదితరులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

‘ఏక్యూజే’ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గుడిలోవలోని ఏక్యూజే సెంటర్ ఫర్ పీజీ స్టడీస్ వారి ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక సందర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాలల విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ మెడ్‌టెక్ జోన్, ప్రగతి మిథైన్ స్టీల్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా విద్యార్థులు వైద్యరంగంలో అధునాతన విషయాలను, వైద్య పరికరాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలల డైరెక్టర్ డాక్టర్ పి.సుధారాణి మాట్లాడుతూ, పారిశ్రామిక సందర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి.జోషి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

‘సాయిగణపతి’లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి ఇంజినీరింగ్ కళాశాలలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఒఎస్‌జి ఫౌండేషన్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, యువతీ యువకులు 114 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కళాశాల చైర్మన్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ జివి.ప్రదీప్‌వర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనీల్‌కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.మహేష్ మాట్లాడుతూ, 18 నుంచి 60 ఏళ్ల వయసున్న వారు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

వేతన సవరణకు మోకాళ్లపై నిరసన

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ కార్మికులకు వేతన సవరణ చేయాలని డిమాండ్‌తో ఉక్కు ఉద్యోగులు మోకాళ్లపై నిరసన చేపట్టారు. కూర్మన్నపాలెం నుంచి స్టీల్ ప్లాంట్ ప్రధాన ద్వారానికి వెళ్లే రహదారిలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. గత ఏడాది ఎన్‌జెసిఎస్‌లో వేతన ఒప్పందం జరిగినప్పటికీ ఇప్పటివరకు కార్మికులకు వేతన సవరణ చేయకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ ఉద్యోగులతో పాటు పలు విభాగాలకు చెందిన సీనియర్ ఉద్యోగులు సైతం పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతో పాటు వేతన సవరణ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

'వైసిపి భూముల కబ్జాతోనే వ్యతిరేక తీర్పు'

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తరాంధ్రలో ప్రభుత్వ భూములను వైసిపి నేతలు కబ్జా చేయడం వల్లనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక తీర్పు వచ్చిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుషికొండను బోడిగుండును చేయడం, హయగ్రీవ కొండలను తవ్వడం, క్రిస్టియన్ భూములను కబ్జా చేయడం, దసపల్లా భూములను ఎంపీ కుటుంబ సభ్యులకు రాయించడం వంటివి ఓటేసే పట్టభద్రులు గమనించారన్నారు. సమ్మిట్ ద్వారా రూ.13.45 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పినా యువత విశ్వసించలేదు అనడానికి ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనం అన్నారు. ఎంవిపిలోని పచ్చని చెట్లను నరికేసి పర్యావరణానికి విఘాతం కల్పించారని, ఏయూను పార్టీ కార్యాలయంగా మార్చేయడాన్ని పట్టభద్రులు గమనించారని తెలిపారు. ఓటర్ నమోదు ప్రక్రియ నుంచి ఎన్నికల కౌంటింగ్ వరకు అధికార దుర్వినియోగానికి వైసిపి పాల్పడిందని, వెండి బిళ్లలు, నగదు పంపిణీ చేసినా పట్టభద్రులు నమ్మలేదన్నారు. సుబ్బారెడ్డి పిఎ లావణ్య అనధికారికంగా పోలింగ్ కేంద్రాల్లో తిరిగినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి చెంప పెట్టు అన్నారు. వైసిపి నేతలు, మంత్రులు దోపిడీ, కక్ష సాధింపు చర్యలు మానుకొని ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష మేరకు మండలిలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు గళం వినిపించాలని కోరుతూ ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాస పట్నాయక్, పోతు ప్రసాద్, రూప, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మాధవ యువజన సమాజం భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -మాధవధార : శ్రీ మాధవ యువజన సమాజం నూతన భవన నిర్మాణానికి 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాల్ రావు, సహాయ కన్వీనర్ పప్పల రామచంద్రరావు మాట్లాడుతూ, శ్రీ మాధవ యువజన సమాజ అభివృద్ధిలో భాగంగా పేదలకు ఉపయోగపడే విధంగా సామాజిక భవనంతో పాటు, దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మాధవధార గ్రామ ప్రజల ఆర్థిక సహాయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార ప్రాంతానికి చెందిన స్టీల్‌ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి సనపల జగదీశ్వరరావు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవధార గ్రామ ప్రజలు సనపల వరప్రసాద్, సంబాల ఈశ్వరరావు, బి టి స్వామి, వావిలపల్లి వెంకట్రావు, పేడాడ రమణికుమారి, పేడాడ నరసింహారావు, సనపల నరసింహస్వామి, సనపల ఉమాపతి, సనపల నారాయణస్వామి, పప్పల శ్రీదేవి, బగాది శ్యామల, సనపల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన అనంతరం పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు

సుందరీకరణ పనులు త్వరగా పూర్తిచేయాలి

జివిఎంసి కమిషనర్ రాజాబాబు

ప్రజాశక్తి-విశాఖపట్నం : నగర సుందరీ కరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. షీలానగర్ ఎయిర్‌పోర్ట్, ఎన్ఎడి జంక్షన్, మర్రిపాలెం, మురళీనగర్, తాటిచెట్లపాలెం, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్ తదితర ప్రాంతాలలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి-20 సదస్సుకు దేశవిదేశీ ప్రతినిధులు వస్తున్నందున వారికి ఆహ్లాదం కల్పించేందుకు నగర సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధాన మార్గంలోని బ్యారికేడ్ల వద్ద వినియోగంలో లేని కేబుల్ వైర్లు తొలగించాలని, అవసరమైన వైర్లను క్రమబద్ధీకరించాలని, అనుమతిలేని ప్రకటన బోర్డులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. రైలింగ్‌కు పెయింటింగ్ రెండవ సారి వేయాలని, సెంట్రల్ మీడియంలోని ఖాళీలో నూతనంగా మొక్కలు నాటాలని, పాతబడిన సూచిక బోర్డులను తొలగించి నూతనంగా ఏర్పాటు చేయాలని, బస్ షెల్టర్లను ఆధునీకరించాలని, మొక్కలకు ట్రిమ్ చేస్తూ, ప్రధాన రహదారి పొడుగునా ఉన్న ప్రతి మొక్కకు రోజు వారి నీరు పోయాలని ఆదేశించారు. మాధవధార రిజర్వాయర్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అందంగా తయారుచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, హార్టికల్చర్ డీడీ ఎం.దామోదరరావు, జోనల్ కమిషనర్లు ఆర్‌జివి.కృష్ణ, సింహాచలం, మల్లయ్యనాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వేణుగోపాలరావు, డీసీపీ సంజయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఎఎంఒహెచ్‌లు, ఏసీపీలు, ఇతర జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

పలు సూచనలు చేస్తున్న జివిఎంసి కమిషనర్ రాజాబాబు

విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించాలి

ప్రజాశక్తి- ములగాడ : విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ తదితర పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర ఆచార్యులు డాక్టర్ సత్యనారాయణ సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాన్ని, జాతీయ సేవా పథక యూనిట్లను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెయింట్ ఆన్స్ విద్యార్థినులు క్రమశిక్షణకు మారుపేరని, వారు ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం సక్రమంగా ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 20, 21 తేదీలలో నిర్వహించనున్న వివిధ పోటీలలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు పాల్గొనాలని కోరారు. సామాజిక దృక్పథం వల్ల మాత్రమే సాంఘిక శాస్త్రాలకు మనుగడ ఉంటుందన్నారు. జాతీయ సేవా పథకంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులను ఆయన పరిశీలించి విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగ విద్యార్థులు, సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు ఇపిఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ సత్యనారాయణను ప్రోగ్రాం అధికారులు సత్కరించారు.

'నాటునాటు'కు ఆస్కార్‌పై అభినందనలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆర్ఆర్ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు రావడంతో ఆ సినిమా టీమ్‌కు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అభినందనలు తెలిపింది. ఈ మేరకు శనివారం విశాఖ పౌర గ్రంథాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఎన్ఎడి.పాల్, కార్యదర్శి నరవ ప్రకాశరావు సీనియర్ నటుడు ఎస్‌కె.మిశ్రో మాట్లాడుతూ, తెలుగు పాటకు ఆస్కార్ అవార్డు రావడం అభినందనీయ మన్నారు. ఆస్కార్ అవార్డు పొందిన చిత్రాలతో ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి.చిన్నారావు, కస్తూరి వెంకటరావు, ఎస్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట

నూకాంబిక అమ్మవారి శిఖర ప్రతిష్టలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : దుగ్గపువానిపాలెం గ్రామంలో శనివారం నూకాంబిక అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గుడి నిర్మాణకర్త, సింహాద్రి ప్రాపర్టీస్ ఛైర్మన్ సిగిలిపల్లి రవి, కవిత దంపతులు పూజా కార్యక్రమాలు జరిపారు. గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ప్రగడ అప్పల నరసయ్య, కొన్న ఎర్రన్న, అప్పారావు, సరగాల రమణ, బి.ఎ.సత్యం, దుగ్గపు దానప్పలు, అప్పిని సన్యాసిరావు, డిజిపి యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నూకాంబికా కోలాటం అలరించింది.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : రామకృష్ణనగర్‌లోని రామలింగేశ్వర ఆలయంలో ఈఓ రమాబాయి, ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డేటి కిరణ్ కుమార్ సమక్షంలో హుండీని లెక్కించారు. మూడు నెలలకు గాను రూ.1,70,523 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్‌వైజర్ జగన్నాథరావు, క్లర్క్ రామాంజనేయులు, సభ్యులు మూర్తి, అమ్మాజీ, శ్రీదేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపుతో టిడిపి విజయోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన వేపాడ చిరంజీవిరావు విజయం సాధించడంతో శనివారం పలు ప్రాంతాల్లో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యాన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జివిఎంసి 2, 4 వార్డుల నాయకులు బడిగింటి నీలకంఠం, పాసి నరసింగరావు, నగర కార్యదర్శి పిట్టా సురేష్, మండల అధ్యక్షులు డిఎవిఎన్.రాజు, నాయకులు వై.అనిల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టి.నగరపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాల్చారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొట్నూరు రాము, పార్టీ నాయకులు తమ్మిన వెంకట రమణ పాత్రుడు, పూసర్ల రామారావు, పి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెం : 54వ వార్డు పరిధి ఐటిఐ జంక్షన్లో వార్డు టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్తీక్ కట్ల ఆధ్వర్యాన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతమ్మధార : జీవీఎంసీ 26వ వార్డులో టిడిపి కార్పొరేటర్ ముక్కా శ్రావణి ఆధ్వర్యాన కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ముక్కా కిషోర్‌కుమార్, ముక్కా శివ, నర్సింగ్ పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌కు మండలంలోని పలు గ్రామాల నుంచి టిడిపి కార్యకర్తలు చేరుకొని సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.దామోదరరావు, పైల శ్రీను, కాళ్ల శ్రీను, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పివిజి.కుమార్ ఆధ్వర్యంలో దేవరాపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. దేవరాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కుమార్‌తో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. భారీ ఎత్తున బాణాసంచాలు కాల్చి, కేరింతలు కొడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ, నేతలు పోతల పాత్రునాయుడు, కొమరా బాబూరావు, కె. నాగేశ్వరరావు, మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు, కర్రి నాయుడు, వారాది కన్నబాబు చామంతుల వెంకన్న, శంకరరావు, బండారు అప్పలనాయుడు ఉన్నారు.

అచ్యుతాపురం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయంతో ఆపార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేశారు. బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. తిమ్మరాజుపేట, హరిపాలెం, సెజ్ కాలనీ, పూడిమడక, తదితర గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

దేవరాపల్లిలో కేక్ కట్ చేసి తినిపిస్తున్న పివిజి కుమార్

రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు అన్యాయం

మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ

ప్రజాశక్తి -అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగ వ్యతిరేకంగా ఉందని, కౌలు రైతుల సంక్షేమం గురించి ప్రస్తావనే లేదని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.బాలకృష్ణ బాలకష్ణ విమర్శించారు. శనివారం స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఆళ్ల మహేశ్వరరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల వాగ్దానానికి భిన్నంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సింది పోయి మరింత ఊబిలోకి నెట్టేలా ఉన్న బడ్జెట్‌ను తిరగరాయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్లో కోత విధించడం బాధాకరమన్నారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. మూతపడ్డ చక్కెర కర్మాగారాలను తెరిపించేందుకు కేటాయింపులు చేయక పోవడం చెరుకు రైతులకు తీరని ద్రోహం చేయడమే అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్య సదుపాయం ఉచితంగా అందేలా బడ్జెట్ తిరగరాయాలని, లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

దేవాదాయ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ప్రజాశక్తి- మునగపాక రూరల్: మునగపాకలో వెంకటేశ్వర, రామాలయ నిర్మాణాలకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడప్రసాద్‌తో కూడిన బృందం శనివారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను విజయవాడలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన గోగులు మూర్తి కుటుంబ సభ్యులు గ్రామంలో సర్వే నెంబర్ 420/3లో సుమారు నాలుగు ఎకరాల స్థలాన్ని ఆలయ నిర్మాణాలకు విరాళం ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నారని, ఈ నేపథ్యంలో ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరపున పూర్తి అనుమతులతో పాటుగా కామన్ గుడ్ ఫండ్ నిధులు విడుదలకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జెడ్‌పిటిసిపెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, ఎంపిటిసి సూరిశెట్టి రాము, సహకార సంఘ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహనరావు, పెంటకోట వెంకట్, ఉమేష్, ఆడారి లక్ష్మణరావు, కాండ్రేగుల జగ్గారావు, పెంటకోట శ్రీను, వెలగా శ్రీనివాసరావు, ఆడారి కాశి బాబు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



చిరుధాన్యాలపై నిర్వహించిన ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : చిరు ధాన్యాలతో ఆరోగ్యం కాపాడుకోవచ్చని జీ భీమవరం సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు అన్నారు. శనివారం గ్రామంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చిరు ధాన్యాలపై అవగాహనకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలికి బట్టి మనుష్యులు అనేక శారీరక రుగ్మతలతో బాధపడుతున్నారని, వాటన్నింటికీ పీచు పదార్థాలు ఎక్కువగా ఉండడంతోపాటు సేంద్రీయ విధానంలో పండిస్తున్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మునగాకు ఆహారంగా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయన్నారు. ఎపిఒ ఎమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలకు రాగిజావ, రాగిసంకటి, బెల్లం, వేరుశనగచెక్కలు ఆహారంగా ఇవ్వాలని సూచించారు. ఎంపిటిసి అల్లం శంకర్, కార్యదర్శి చిన్నోడు పాల్గొన్నారు

మోసకారి మాటలకు ఓటుతో గుణపాఠం

జగన్ అబద్ధాలకు చెక్ చెప్పిన పట్టభద్రులు : బుద్ధ నాగజగదీష్

మాట్లాడుతున్న నాగ జగదీష్

ప్రజాశక్తి- అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అబద్ధాలను నిరుద్యోగ యువత నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వర్ రావు ఆరోపించారు. శనివారం స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ లో ఏడు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, మార్చి 23 తర్వాత విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తామన్న మాటలను ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదన్నారు. నిశ్శబ్ద విప్లవాన్ని ఓటుతో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పారన్నారు. గత ఎన్నికల మాదిరిగానే అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ సచివాలయం సిబ్బంది వాలంటీర్ల చేత డబ్బు, వెండి నాణేలు పంపిణీ చేసి గెలుపొందాలని చూసిన అధికార పక్షానికి విజ్ఞులైన పట్టభద్రులు విజ్ఞతతో గుణపాఠం చెప్పి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావును మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రభుత్వ వైఖరిపై ఉద్యమాలతో పోరాడలేక ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు ఓటు రూపంలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలాగా తమ ప్రతీకారం తీసుకున్నారని వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సూరే సతీష్, పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి మళ్ల గణేష్ పాల్గొన్నారు.

చట్టపరమైన వ్యవస్థాపకతపై వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న గిరిధరన్

ప్రజాశక్తి-సబ్బవరం. : స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లోని లీగల్ ఇంక్యుబేషన్ సెంటర్‌లో చట్టపరమైన వ్యవస్థాపకత, లీగల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను 'విబోధ' పేరిట నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. సూర్యప్రకాష్ తెలిపారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న దక్షిణాసియా ఎల్‌పిజి చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ జి.ఎస్. గిరిధరన్ మాట్లాడుతూ 2015 తర్వాత ప్రోత్సాహం కారణంగా బహుళ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా సంపద పంపిణీతో దేశం ఎలా అభివృద్ధి వైపు దూసుకుపోతుందనే వివరించారు. స్టార్టప్ ఇండియాతో ప్రభుత్వం, మూడేళ్లపాటు పరిశ్రమలను ప్రోత్సహిస్తుందన్నారు. ఏ రంగమైనా వ్యాపారంలో తొలిరోజుల్లో కష్టాలు, ఒడిదుడుకులు సర్వసాధారణమని, అయితే స్పష్టమైన రోడ్‌మ్యాప్ కలిగి, మంచి సేవలను అందించడం ద్వారా పోటీలో నిలబడటమే కాకుండా సంస్థ స్థిరపడగల్గుతుందని అన్నారు. స్టార్టప్‌ల ద్వారా వినూత్న ఆలోచనలు అమలులోకి తీసుకురావడం ముఖ్యమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో జీవనోపాధి కీలకమన్నారు

డిఎల్ఎన్‌యు విసి ఆచార్య సూరప్రకాష్ ప్రారంభోపన్యానం చేస్తూ, లీగల్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు నైపుణ్యాన్ని వృద్ధి చేసుకుంటే ఈ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. లీగల్‌ఎడ్జ్ సహ వ్యవస్థాపకులు హర్ష్ గగ్రానీ, స్పెక్ట్రమ్ భాగస్వాములు, వ్యవస్థాపకులు ఖ్యాతి ఝా, మతాధికారులు అండ్ వైజ్‌మెన్ స్థాపకుడు అవి కల్రా, లారాటో అండ్ పోష్ చెక్‌ఆర్గ్ స్థాపకుడ రోహన్ మహాజన్ వంటి వారిని వర్క్‌షాప్‌నకు ఆహ్వానించారు. కార్యక్రమంలో డిఎస్ఎన్ఎల్‌యు ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. మధుసూధనరావు, డైరెక్టర్ అకడమిక్ అండ్ రీసెర్చ్ డాక్టర్ దయానందమూర్తి, ఫ్యాకల్టీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ నందిని సిపితోపాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35మంది న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

అధికారులతో సమీక్షలో డిఇఒ వెంకటలక్ష్మమ్మ

మాట్లాడుతున్న డిఇఒ వెంకట లక్ష్మమ్మ

ప్రజాశక్తి- అనకాపల్లి : పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఇఒ వెంకట లక్ష్మమ్మ ఆదేశించారు. శనివారం స్థానిక జివిఎంసి బాలికోన్నత పాఠశాలలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, ఇన్విజిలేటర్ల నియామక విధానంపై వివరించారు. అలాగే ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో రాగి జావ పంపిణీ ప్రారంభోత్సవం, నిర్వహణపై పలు సూచనలు చేశారు. పరీక్ష పేపర్లు ఏ తేదీకి కస్టోడియన్ సెంటర్లకు చేరుతాయి, వాటిని ఏ విధంగా తీసుకోవాలనే విషయాలపై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆడారి రవిబాబు వివరించారు. సమావేశంలో ఎలమంచిలి ఉపవిద్యా శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఇఒ కార్యాలయ ఎపిఒ వెంకటేశ్వరరావు, ఎఎస్ఒ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ కరెక్షన్స్‌లో నిర్లక్ష్యం వద్దు

ఉపాధ్యాయులపై డిప్యూటీ డిఇఒ ఆగ్రహం

తరగతి గదిలో విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక జివిఎంసి ప్రధాన ఉన్నత పాఠశాలను శనివారం ఎలమంచిలి ఉపవిద్యా శాఖ అధికారి ప్రేమ్‌కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 8వ తరగతి విద్యార్థులు బైజుస్ ట్యాబ్ వినియోగం ఎలా చేస్తున్నది పరిశీలించారు. అలాగే విద్యార్థులను ఉపాధ్యాయులు ఎలా అబ్జర్వ్ చేస్తున్నారు, నోట్ బుక్స్ ఎలా చెక్ చేస్తున్నారు పరిశీలించారు. ట్యాబుల వినియోగం వల్ల విద్యార్థుల స్థాయి ఎలా పెరిగింది అడిగి తెలుసుకున్నారు. నోట్ బుక్స్ కరెక్షన్ విషయంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.ఎంఇఒ దివాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో రైతన్నల హర్షం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : ఉపరితల ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షపు జల్లులతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇపుడిపుడే వేడెక్కుతున్న వాతావరణం చల్లబడి ఉపశమనం కలిగించడంతోపాటు. శనివారం కురిసిన వర్షం పప్పు పంటలకు, చెరుకు సాగుకు, ఎంతగానో ఉపకరిస్తుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో నువ్వుపంట, ఉలవలు, చెరుకు సాగు అవుతున్నాయి..వందలాది ఎకరాల్లో చెరకు కార్సి తోటలు ఉన్నాయి. ఈ వర్షం వాటికి ఎంతగానో ఉపకరిస్తుందని రైతులు అంటున్నారు.

కశింకోట: ఉపరితల ద్రోణి ప్రభావంతో శనివారం సాయంత్రం కశింకోటలో తేలికపాటి చిరుజల్లులు కురిసాయి. వాతావరణం చల్లబడడంతోపాటు వేసవి దుక్కులు, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షం వల్ల మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు.

: **కె.కోటపాడు:** మండలంలోని శనివారము మధ్యాహ్నం ఉరుములు. ఈదురు గాలులతో మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈ వర్షం అన్ని రకాల పంటలకు మేలు కలుగుతున్నప్పటికీ మామిడి జీడి మామిడి తోటలకు నష్టం కలుగుతుందని రైతులు అంటున్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

హౌసింగ్ డే సందర్భంగా పనులను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి- మునగపాక రూరల్: జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని డిఎల్‌డిఒ మంజులవాణి కోరారు. శనివారంమండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో జగనన్న లేఅవుట్‌ను సందర్శించారు. లబ్ధిదారులతో సమావేశమయ్యారు. లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల్లో జాప్యానికి కారణాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, నీటి సౌకర్యాలు మెరుగుకు చర్యలు చేపట్టాలని స్థానిక సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరగా, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎరవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, ఇఒపిఆర్‌డి పి. ఈశ్వరరావు, విద్యుత్, హౌసింగ్ ఎఇలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ మంజులా వాణి

సబ్బవరం: మండలంలోని జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి కిరణకుమారి అధికారులను ఆదేశించారు. హౌసింగ్ డే సందర్భంగా అసకపల్లి పంచాయతీ శివారు ఎర్రవానిపాలెంలో జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డిపిఒ శిరీషారాణి

ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్ నాయుడు, హౌసింగ్ ఎఇ శేఖర్, ఎఇ హిమబిందు, ఎపిఎం సాయి రమేష్, ఉప సర్పంచ్ కరణం సురేష్, కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష

బుచ్చయ్యపేట :మండలంలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలనిడిపిఒ శిరీషారాణి అధికారులను ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని తైపురం గ్రామంలో హౌసింగ్ కాలనీని సందర్శించి, ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనుల పురోగతిపై సమీక్షించారు.ప్రభుత్వ స్థలాలు పొంది ఇళ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్రభుత్వమే మౌలిక వసతులను కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చకర్ల శ్రీను, ఇఒపిఆర్‌డి లవరాజు, హౌసింగ్ ఎఇ గోపీనాథ్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్లకు ధన్యవాదాలు

మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నేతలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు ఓట్లు వేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఓటర్లకు వామపక్ష పార్టీల నేతలు ధన్యవాదాలు తెలిపారు. శనివారం సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ, ప్రధాన రాజకీయపార్టీలు ఎన్ని విధాలుగా ప్రలోభపెట్టినా, పిడిఎఫ్ అభ్యర్థికి 38వేలు పైచిలుకు ఓట్లు వేసి, అండగా నిలవడం ఆనందదాయకమన్నారు. ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి ఓటమి పాలైనప్పటికీ, ప్రజాసమస్యలపై రమాప్రభతో పాటు వామపక్ష పార్టీల నేతలు పోరాటం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయినిబాబు, సిపిఎం మండల కార్యదర్శి రొంగలి ముత్యాలునాయుడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేచలపు కాసుబాబు, వనం సూర్యనారాయణ, ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, కెవిపిఎస్ నాయకులు గాడి ప్రసాదు, రొంగలి తాతబాబు ఉన్నారు.

వద్దాది: ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు ఓటేసి అండగా నిలిచిన పట్టభద్రుల ఓటర్లందరికీ బుచ్చయ్యపేట మండల సిపిఎం బాధ్యుడు పినపాత్రుని సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైపోరాటం కొనసాగిస్తామని, విద్యార్థులు,ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, ఇతర అన్ని వర్గాల పక్షాన పోరు కొనసాగుతుందన్నారు.

మూడో విడత ఆసరా సాయం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపిటిసి

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని జి భీమవరం గ్రామంలో మహిళా సంఘాలకు ఆసరా పథకం కింద రూ.84 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారని సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు, ఎంపిటిసి అల్లం శంకరరావు తెలిపారు. శనివారం సచివాలయం వద్ద ఆసరా మంజూరు కరపత్రాలను పంపిణీ చేశారు. మూడో విడత ఆసరా కింద సచివాలయం పరిధిలోని 81 సంఘాలకు చెందిన 1001మందికి రూ.84లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు లబ్ధిదారుల జాబితాను సచివాలయం నోటీస్‌బోర్డులో అంటించారు. కార్యక్రమంలో ఎపిఎం ఎస్ శ్రీనివాసరావు, మండల మహిళ సమాఖ్య అధ్యక్షులు కె. అరుణ, విఒఎలు కుమారి, లక్ష్మీ మౌనిక, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

పిహెచ్‌సిలో అగ్ని ప్రమాదం

దగ్ధమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో శుక్రవారం రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో దగ్ధమైంది, పిహెచ్‌సి లోపల, పొంగణమంతా మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో పిహెచ్‌సిలో వాచ్‌మ్యాన్ అల్లు రమణ, స్టాఫ్ నర్స్ జి.రాణి, ఉన్నట్లు వైద్యాధికారిణి ఎస్.లలిత తెలిపారు. హాస్పిటల్లో నాడు నేడు పనులు జరుగుతుండడంతో ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ నేటికీ బిగించ లేదన్నారు. సంఘటనపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు డాక్టర్ లలిత తెలిపారు.

పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ అండ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ అండగా నిలుస్తుందని డెయిరీ రీజనల్ మేనేజర్ పి నాగఅప్పారావు అన్నారు. శనివారం మడుతురు గ్రామంలో నూతన పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిపశువులకు రూ.50కే వ్యాక్సిన్, ఆడ దూడలు పుట్టేలా రూ.500లకే కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లను పాడిరైతులకు డెయిరీ అందజేస్తోందన్నారు. హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ జిల్లాలో మిగతా డెయిరీలతో పోల్చుకుంటే, హెరిటేజ్ డెయిరీ పాలకు అధిక ధర చెల్లిస్తోందన్నారు. సభ్య రైతులకు బీమా సదుపాయం కల్పిస్తూ ప్రమాదవశాత్తు చనిపోతే రూ.రెండు లక్షలు,సహజ మరణానికి రూ.50వేలు పరిహారం అందేలా చర్యలు చేపట్టి,

పాలసేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాగప్పారావు

పాడిరైతుల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాడి రైతులు ధనలక్ష్మి, ఈశ్వరరావు, బలిరెడ్డి శీను, గోవిందు, శ్రీనివాసరావు విజయ్ పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాలలో గీతం 'ఎస్‌టిఐ హబ్'

ప్రజాశక్తి-మధురవాడ : అల్లూరి జిల్లా అరకు, పాడేరు మండలాలలోని 12 గిరిజన గ్రామాలలో ప్రజలు సామాజిక, ఆర్థిక స్వావలంబన సాధనకు ఆధునిక స్వయం ఉపాధి మార్గాలపై నిరంతర శిక్షణ అందించడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) అనుబంధ సీడ్ (సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్) డివిజన్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి భారీ ప్రాజెక్టును మంజూరు చేసింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకులు డాక్టర్ ఐ.శరత్‌బాబు ప్రాజెక్టుకు ప్రధాన పర్యవేక్షకుడుగా వ్యవహరించనున్నారు. సహ పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ రాజా ఫణిపప్పు, ప్రొఫెసర్ మంజుశ్రీ సహకారం అందిస్తారు. ప్రాజెక్టు అమలులో భాగంగా డిఎస్‌టి రూ3.64 కోట్లను కేటాయించిందని డాక్టర్ శరత్‌బాబు తెలిపారు. పాడేరులో సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ (ఎస్‌టిఐహబ్‌)ను, ఇతర ప్రాంతాలలో అనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గీతం ఎస్‌టిఐ హబ్‌లకు ఐటిడిఎ, కృషి విజ్ఞాన కేంద్ర, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ట్రైఫెడ్, జిసిజిసి, నాబార్డు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా రానున్న మూడేళ్లలో దాదాపు 4 వేల మంది గిరిజనులకు లబ్ధి పొందేలా చేయాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

గీతం ఎస్‌టిఐ హబ్‌ల ద్వారా అందించే శిక్షణ

గీతం సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా రెండు సౌర ఆధారిత శీతల గిడ్డంగులు, వెజిటబుల్ ప్రోసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటుచేస్తారు. ఎంపిక చేసిన గిరిజనులకు వారి ప్రాంతాలలోనే వలిసెల పూల సాగు, వలిస గింజల నుంచి నూనెను వెలికి తీసే పద్ధతులు, వ్యర్థాలను పాడి పరిశ్రమలో పశువులకు ఆహారంగా ఉపయోగించే విధానం, వలిస పూల సాగు సమయంలో తేనెటీగల పెంపకం, తేనె సేకరణ శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసే పద్ధతులపై శిక్షణ నిస్తామనిశరత్‌బాబు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా ఎస్‌టిఐ హబ్‌ నుంచి అందించే గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను పెంచడానికి "క్వాలిటీ ఎస్యూరెన్స్ క్వాలిటీ కంట్రోల్" ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజనులకు వీటితో పాటు అంతర్ పంటల ప్రాధాన్యతను తెలిసేలా చిరుధాన్యాల సాగుపద్ధతులపై శిక్షణ, అవగాహన కలిగిస్తామన్నారు.విజయనగరం జిల్లా అలమండలో గ్రామీణ మహిళలకు ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్‌ల ద్వారా విజయవంతంగా శిక్షణనిస్తున్న డాక్టర్ శరత్‌బాబుకు ఎస్‌టిఐ హబ్‌ల నిర్వహణ బాధ్యతను అప్పగించినట్లు డిఎస్‌టి శాస్త్రవేత్త డాక్టర్ కొంగ గోపీకృష్ణ తెలిపారు.

వైభవంగా వార్షికోత్సవం

ప్రజాశక్తి -మునగపాక రూరల్: మునగపాక పల్లపు వీధిలో సాంబమూర్తి స్వామి మూడవ వార్షికోత్సవాన్ని శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. టిడిపి నాయకులు దాడి ముసలినాయుడు, మొల్లేటి సత్యనారాయణ, మాజీ జెడ్‌పిటిసి మళ్ల సంజీవరావు, మాజీ ఎంపిటిసి టెక్కలి పరశురాం తదితరులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

గుల్లేపల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-సబ్బవరం : బోకం దేముడుబాబు కుటుంబ సభ్యుల సహకారంతో మండలంలోని గుల్లేపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నూకాంబిక విగ్రహ ప్రతిష్ఠ శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బోకం సూర్యకుమారి, జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావులతో పాటు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ బండారు మంగ, శ్రీను టిడిపి నేతలు గండి రవికుమార్ మాజీ ఎంపిపి గండి దేముడు, తమరాన బంగారునాయుడు, బైలపూడి సత్యం, బోకం యశోద నాగరాజు విగ్రహ ప్రతిష్ఠ, పూజల్లో పాల్గొన్నారు.

పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-అనకాపల్లి : నూకాంబిక అమ్మవారికి కొత్త అమావాస్య జాతర సందర్భంగా గౌరీ పంచాయతన దేవస్థానం, గౌరీ సేవా సంఘం పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ అందజేశారు. పెంటకోట సుజాత ఆధ్వర్యంలో కోలాటాలు, మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసిరావు, కార్యదర్శి బుద్ద రమణాజీ, కోశాధికారి శివ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, పిళ్ల సూరి అప్పారావు పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న న్యాయమూర్తి

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని శనివారం విశాఖ అదనపు జిల్లా జడ్జి ఎం.సువర్ణరాజు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు అనంతరం దుశ్శాలువాతోసత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనకాపల్లి సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు, అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ షేక్ అబూ తలీబ్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ అమర రంగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పి ప్రతిమ, ఆలయ ఇఒ చంద్రశేఖర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పాలకొలుపు

ప్రజాశక్తి- పరవాడ: మండలంలోని పెదముషిడివాడ గ్రామంలో వేణు గోపాల యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాడుపెద్దు పాలకొలుపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని 12 ముఖ్య తాడుపెద్దులు గరిడిలతో వచ్చి ,పాలకొలుపు ఊరేగింపులో పాల్గొన్నాయి. అన్న సమారాధన నిర్వహించారు.. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావు రాష్ట్ర యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు వై నూకనమ్మ, అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబూరావు యాదవ్, అనకాపల్లి డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, పెంటారావు, 79 వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, 88 వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, పరవాడ మాజీ జెడ్‌పిటిసి పైలా జగన్నాథరావు, మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, కశింకోట మాజీ ఎంపిపి పంచదార్ల సూరిబాబు, లక్ష్మి, వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా యాదవ సంక్షేమ నాయకులు, పరవాడ మండలం ప్రజా ప్రతినిధులు, గరిడి దాసులు,భక్తులు పాల్గొన్నారు. వేడుకలో పాల్గొన్న అతిథులకు సత్కరించి, మెమొంటోలు అందజేశారు.

మాట్లాడుతున్న వెంగళరావు యాదవ్

పలు చోట్ల భారీ వర్షం

-కూలిన చెట్లు, విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: డివిజన్ పరిధిలోని శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి కేడీపేట, నర్సీపట్నం రోడ్డు మార్గంలో రోడ్డుపై భారీ చెట్టు పడిపోవడంతో వాహనాలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ఉదయం నుంచి ఎండ తన ప్రతాపం చూపించడంతో ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు కురిసిన వర్షానికి సేద తీరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జీడిమామిడి తోటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కోటవురట్లలో కురుస్తున్న వర్షం

మాకవరపాలెం: మాకవరపాలెం, తామరం, కొండల అగ్రహారం, గిడుతూరు, రాచపల్లి గ్రామాల్లో వర్షం పడింది. వర్షం మరిన్ని రోజులు కురిస్తే మామిడి తోటల పిందెలు రాలిపోయే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు.

కోటవురట్ల: మండల వ్యాప్తంగా శనివారం మధ్యాహ్నం నుండి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి మండల కేంద్రంలో ప్రధాన రహదారులపై నీరు ప్రవహించింది. సీతారామరాజు నగర్ ప్రాంతంలోని నల్లాలలో నీరు పొంగి ప్రవహించింది. వర్షంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వర్షానికి చిరు వ్యాపారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రధానంగా మామిడి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

గొలుగొండ మండలంలో కూలిన చెట్టు

గొలుగొండ: మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. ఏఎల్‌పురంలో ఈదురుగాలితో కూడిన వర్షం కురవడంతో పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న చెట్టు కేడీపేట, నర్సీపట్నం ప్రధాన రహదారిపై కూలి పోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాహనాల రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. చీడిగుమ్మల గ్రామంలో రెండు చోట్ల చెట్టు కూలి విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈఈ సురేష్‌బాబు, డిఈ సత్యానంద్ సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఇప్పటికే పూత పిందె దశలో ఉన్న జీడిమామిడి తోటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని పలువురు రైతులు చెబుతున్నారు.

మాట్లాడుతున్న అప్తాల్మిక్ అధికారి గణపతిరావు

గ్లకోమాపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయంలో శనివారం గొడిచెర్ల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో గ్లకోమాపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, 40 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలతో పాటు గ్లకోమా పరీక్షలు ప్రతీ సంవత్సరం విధిగా చేయించుకోవాలని సూచించారు. గ్లకోమాతో కంటిలో ఒత్తిడి (ఐ ఓ పి) ఎక్కువై తద్వారా కంటి లోపల రెటీనా లో నరాలు దెబ్బతిని చూపు శాశ్వతంగా పోతుందని తెలిపారు. గ్లకోమా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతీ సంవత్సరం గ్లకోమా వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. అప్తాల్మిక్ అధికారి మజ్జి గణపతిరావు మాట్లాడుతూ, గ్లకోమా నిర్ధారణ పరీక్షలకు అనకాపల్లి ఎన్.టి.ఆర్ ఆసుపత్రిలో ప్రత్యేక పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ముందుగా గుర్తిస్తే ఈ వ్యాధిని చాలా వరకు నివారించ వచ్చునని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 55 మందికి కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. 104 వైద్యాధికారి కీర్తినిధి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, వైద్య సిబ్బంది త్రినాధ్, ఝాన్సీ, రత్నం, నవరంజని, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు

ప్రజాశక్తి -మాకవరపాలెం: పైడిపాల రెవెన్యూ సర్వే నంబరు 711లోని చెరువులో తుమ్మచెట్లను నరికిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ప్రసాదరావు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నరికినట్లు అందిన సమాచారంతో కలప తరలించకుండా వీఆర్‌ఎస్ కాపలా ఉంచామన్నారు. కలప కోసం చెట్లను నరకడం చట్టరీత్యా నేరమని, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంకాం కోర్సులో బోధించుటకు ఎంకాం ఫస్ట్ క్లాస్‌లో పాసైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. ప్రథమ స్థాయి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కళాశాలలో పని చేయుటకు తోటమాలి, కళాశాలకు స్కిల్ హబ్ సెంటర్లో పని చేయుటకు ఒక స్వీపర్‌కు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలకు అభ్యర్థులు స్వయంగా ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు హాజరు కావాలన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

పరీక్షల సామగ్రితో విద్యార్థులు

ప్రజాశక్తి -కొత్తకోట: చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చునని అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధు అన్నారు. కొత్తకోటలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు పరీక్షా సామగ్రి అట్టలు, పెన్నులు ఉచితంగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 10వ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలన్నారు. మరింతగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, వసతి గృహ సంక్షేమ అధికారి రాము, దళిత సంఘం నాయకులు యాదగిరి దాసు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: చదువుతో మంచి స్థాయికి చేరుకోవచ్చని అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధు అన్నారు. శనివారం నర్సీపట్నం ఎస్సీ బాలికల వసతి గృహ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా అట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నూకరాజు, ఉపాధ్యాయులు గాయత్రి, అప్పలరాజు, వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి, దళిత సంఘ నాయకులు యాదగిరి దాసు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని పాకలపాడు హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టీడీపీ మండల కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ, బిసి సెల్ అధ్యక్షులు బుర్ర రమణ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు.

విద్యాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సైనిక స్కూల్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం మండలం కొత్తకోట విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న రొంగల కీర్తి ప్రవస్తి, 6వ తరగతి చదువుతున్న సియ్యాద్రి కార్తికలు ఇటీవల జరిగిన సైనిక స్కూల్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. కార్తిక (6,976ర్యాంకు), కీర్తి ప్రవర్తి (7750) జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. మొదటి రౌండ్ కౌన్సిలింగ్‌లో వీరు ఇద్దరు తమిళనాడు రాష్ట్రంలోని వికాస్ సైనిక్ స్కూల్‌లో సీటు పొందారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను విద్యాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ గట్టా వర ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

అభినందిస్తున్న ప్రిన్సిపల్ వరప్రసాద్

ఆలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో వెంకటేశ్వరస్వామి నూతన ఆలయానికి గ్రామ శివారులో ఉన్న బోయిన చెరువు సమీపంలో శంకుస్థాపన శనివారం నిర్వహించారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఎక్కల రామకృష్ణ దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో లాలం నానిబాబు, రుత్తల రమణ, సామిరెడ్డి జోగిబాబు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై వినతి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణపై ఫోరం ఫర్ బెటర్ సొసైటీ పన్ను చెల్లింపుదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి, కార్యదర్శి కె.శివనారాయణరాజు శనివారం పలు సలహాలు, సూచనలు, అభ్యంతరాలతో మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తమ అభ్యంతరాలు, సూచనలు పరిగణలోనికి తీసుకోవాలని వారు కోరారు.

వినతిపత్రం ఇస్తున్న ఫోరం సంక్షేమ సభ్యులు

రికార్డులు పరిశీలిస్తున్న ఉదయశ్రీ

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: సచివాలయ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని డిఎల్‌డిఒ, మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ తెలిపారు. మండల కేంద్రంలోని సచివాలయం సందర్శించి రికార్డులు పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించి, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడా లన్నారు. అదేవిధంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో సమావేశ మందిరం వద్ద మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జగనన్న కాలనీ నిర్మాణాలపై సమీక్షించారు. అర్హులందరికీ జగనన్న ఇళ్ల మంజూరు చేయాలని సూచించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఇళ్ల ఉగాది నాటికి పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన జగనన్న గృహ నిర్మాణాలు

మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి -గొలుగొండ: జగనన్న కాలనీలో లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అగ్రికల్చరల్ అధికారి బి.మోహన్‌రావు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేటట్లుగా లబ్ధిదారులకు అధికారులు అందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అంతకు ముందు చిన్నయ్యపాలెం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డేవిడ్‌రాజు, తహశీల్దార్ ఆనందరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: త్వరిత గతిన జగనన్న గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో సీతారామరాజు లబ్ధిదారులకు సూచించారు. నక్కపల్లిలో జగనన్న లే అవుట్‌ను శనివారం సందర్శించారు. గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేగంగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. జగనన్న లేఅవుట్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. హౌసింగ్ ఏఈ రాజు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ నాగభూషణం, వర్క్ ఇన్స్పెక్టర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సాగుబడి రికార్డులో పేర్లు తొలగింపుపై
ఆదివాసీల ఆందోళన

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం ఎంకె.పట్నం శివారు చటర్జీపురం గ్రామం గదబ ఆదివాసీల సాగుబడి రికార్డులలో ఉన్నా ఆదివాసీల పేర్లను ఏకపక్షంగా తొలగించారని, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంకె.పట్నం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 139లోని పదెకరాల భూమిలో చటర్జీపురంకు చెందిన గదబ ఆదివాసీలకు చెందిన నాలుగు కుటుంబాలు తరతరాలుగా సాగులో ఉన్నాయన్నారు.. కేదారి రాజుబాబు అనే కుటుంబం కూడా అదే భూమిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుందన్నారు. గిరిజనులు మెట్టు పంటలను పండిస్తూ జీవనోపాధి సాగిస్తున్నారని తెలిపారు. గతంలో తాము ఇచ్చిన వినతిపత్రాలపై స్పందించిన రోలుగుంట రెవెన్యూ అధికారులు సాగు అనుభవాన్ని తనిఖీ చేసి సాగుబడి రిజిస్టర్‌లో పేర్లను కూడా నమోదు చేసి, రిజిస్టర్ సర్టిఫికేట్ కాఫీలు కూడా ఇచ్చారన్నారు. తమ సాగులో ఉన్న భూమిని కాకినాడ జిల్లా బిక్కవోలు మండలానికి చెందిన ఒక వ్యక్తి పేరుతో మార్చేయబోతున్నారని తెలుసుకొని స్థానిక అధికారులకు గతంలోనే విజ్ఞప్తి చేశామన్నారు.నర్సీపట్నం న్యాయస్థానంలో కూడా ఆ గిరిజనేతరుడిపై దావా వేశామన్నారు. సాగులో ఉన్న వారికి కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా, తమ వాదనలూ వినకుండా రికార్డుల్లో మార్పు చేయడం చట్టపరంగా చెల్లదన్నారు. గత ఏడాది నవంబర్‌లో తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు ఆయా రికార్డులు మార్పు చేయడంతో పాటు సాగుబడి రిజిస్టర్‌లో అప్పటికే నమోదైన తమ పేర్లను తొలగించేశారని బాధితులు ఆరోపించారు. తమకు ఈ భూమి తప్పా వేరే జీవనాధారం లేదని, వ్యవసాయాన్ని నమ్ముకొని తాతల నుంచి నుండి ఇక్కడే జీవిస్తున్నామని తెలిపారు. అఖిలభారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం మండల కన్వీనర్ మోసూరి రాజు మాట్లాడుతూ, నాన్ షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసీలకు అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత చాలా అన్యాయం జరుగుతోందని వాపోయారు. చీడికాడ నుంచి నాతవరం ప్రాంతంలోని మండలాల్లో ఆదివాసీల సాగులో ఉన్న భూముల్ని ఏకపక్షంగా రికార్డులు మార్చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం కనిపించడం లేదన్నారు. తొలగించిన ఆదివాసీ సాగుదారుల పేర్లను రికార్డుల్లో పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు నీలాపు నూకాలమ్మ, అప్పలనాయుడు ు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

అంగన్‌వాడీల చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్ సరఫరా ప్రభుత్వమే చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి తెలిపారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.తులసి, జిల్లా నాయకులు కె.పద్మ, పి.వరలక్ష్మి, పి.పూజిత, జి.శాంతి పాల్గొన్నారు.

బ్యాంకులు కొల్లగొట్టిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్:ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవులు నిర్వహిస్తున్న మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించడం దుర్మార్గమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ శీతల్ అన్నారు. నిజాయితీపరులైన వీరిద్దరినీ అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండిస్తూ, తక్షణం వారిని విడుదల చేయాలని ప్రధాని మోడీని కోరుతూ శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దటంలో, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని నివారించడంలో మనీష్ సిసోడియా చేసిన కృషి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుందన్నారు. అవినీతిపై అంతగా చర్యలు తీసుకోవాలనుకుంటే బ్యాంకులను, ఎల్ఐసిని కొల్లగొట్టి లక్షల కోట్లు దోపిడీకి పాల్పడిన బిలియనీర్లను అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పవన్, బషీర్, సీర మదన్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిరుధాన్యాల సాగుపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి :రైతులు వేసవి దుక్కులు చేపట్టి చిరుధాన్యాల సాగు చేపట్టాలని వ్యవసాయ సహాయ సంచాలకులు టిఎస్ రాజ్ కమల్ సూచించారు. మండలంలో శనివారం వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో కాగిత, దేవవరం గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పంట పొలాలను సందర్శించారు. వేసవి దుక్కులు, అపరాలు - చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వేసవి దుక్కులు చేపట్టి చిరుధాన్యాలైన ఊదలు, గంట్లు, రాగులు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి ఎద్దడిని తట్టుకుంటూ కేవలం 250-400మి.లీ వర్ష పాతం సరిపోతుందని, ఎరువులు, పురుగు మందులు అవసరం కూడా ఉండదని తక్కువ పెట్టుబడితో అపరాలు సాగు చేయవచ్చునని తెలిపారు. అపరాలు, చిరుధాన్యాలు ఆరోగ్య పరంగా కూడా ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. మధు మేహం, గుండె జబ్బులు వున్న వారికి ఈ ఆహారం ఔషదంగా ఉపయోగ పడుతుందన్నారు. అపరాలు, చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలని
కాగడాలతో గిరిజనుల నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట: విద్యుత్ సౌకర్యం కల్పించాలని రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర గ్రామమైన నీలిబంద ఆదివాసి గిరిజన గ్రామస్తులు కాగడాలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. గోవిందరావు, మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, గ్రామస్తులు మాట్లాడుతూ, చీకటి పడితే అంధకారం నెలకొంటుందని, దట్టమైన అడవి మధ్యలో తమ గ్రామం ఉందన్నారు. క్రూర మృగాల మధ్య జీవనం సాగిస్తున్నామని, నేటికీ తమ గ్రామానికి కరెంటు సౌకర్యం లేదన్నారు. ఎప్పుడు తెల్లవారుతుందోనని బిక్కుబిక్కుమంటూ రాత్రి సమయంలో బతుకుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా కరెంట్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నీరు కోసం మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకున్న పరిస్థితి నెలకొందన్నారు. అనారోగ్యం వస్తే డోలీలతో ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి తమ గ్రామానికి కరెంట్, మంచినీరు, ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొర్ర లక్ష్మణరావు, గెమ్మెల చిన్న, గెమ్మెల చిలకమ్మ పాల్గొన్నారు.

కాగడాలతో నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -కోటవురట్ల:గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చిన్న బొడ్డేపల్లి సర్పంచ్ శివరాం కోరారు. శనివారం వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సచివాలయ పరిధిలో సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకునే అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. తాగునీటి, విద్యుత్ దీపాల సమస్యలు, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. జగనన్న కాలనీల వద్ద లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటి పన్నుల వసూలుపై వాలంటీర్లు దృష్టి సారించి గ్రామానికి ఆదాయ వనరులు సమకూర్చాలన్నారు. అనంతరం పశువర్ధక శాఖ 50శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్న గడ్డి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ శివరాం

రాష్ట్రంలో వైసిపికి పతనం తప్పదు

పజాశక్తి-మాకవరపాలెం: రాష్ట్రంలో వైసీపీ పతనం ప్రారంభమైందని టీడీపీ మండల అధ్యక్షుడు రుత్తల పాత్రుడు, మండల ఇన్చార్జీ అల్లు రామునాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిరంజీవిరావు గెలుపుతో శనివారం మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విజయం టీడీపీ శ్రేణుల సమష్టి విజయంగా పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రం సంక్షో భంలో కూరుకు పోయిందన్నారు. ఈ ఎన్నికలు అన్ని వర్గాల ప్రజలను ఆలోచనలో పడవేశాయని తెలిపారు. గ్రామాల్లో ఇదే ఉత్తేజం పార్టీ కార్యకర్తలు కొనసాగిం చాలన్నారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుత్తల శేషుకుమార్, బుచ్చి రాంప్రసాద్, చినబాబు, కోసూరు శ్రీనివాసరావు, కేతిరెడ్డి చిరంజీవి పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవివరావు గెలుపుతో వైసిపి పతకానికి నాంది పలికిందని పట్టణ టీడీపీ నాయకులు నేతల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ,ఉత్తరాంధ్ర పట్టభద్రులు చిరంజీవిరావును గెలిపించి వైసిపి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బును విచ్చలవిడిగా పంచినప్పటికీ పట్టభద్రులు వైసిపికి బుద్ధి చెప్పాలని తెలిపారు.

నూకాలమ్మ సన్నిధిలో చైర్‌పర్సన్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :స్థానిక అబీద్ సెంటర్లో నూకాలమ్మను మున్సిపాలిటీ చైర్పర్సన్ ఆదిలక్ష్మి దర్శించుకున్నారు. కొత్త అమావాస్యకు జరిగే పండగ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ,నూకాలమ్మ పండగ సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, నూకాంబిక దేవాలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, యూత్ ప్రెసిడెంట్ ధనిమిరెడ్డి ప్రసాద్, నాయకులు కర్రి గోవిందు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి -నక్కపల్లి :

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తులు పోటెత్తారు. సుధూరు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శనివారం తెల్లవారుజాము నుండి ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.కొండపైన, దిగువ ఉపాలయాల్లోనూ వెంకన్నను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

'అనగనగా కథలా' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ:వర్ధమాన నటుడు, విశాఖ వాసి కంచర్ల ఉపేంద్ర నటించిన 'అనగనగా కథలా' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కంచర్ల ఉపేంద్ర, సీనియర్ పాత్రకేయులు నాగబోయిన నాగేశ్వరరావు, పాత్రుడు, స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు ఉపేంద్ర మాట్లాడుతూ తన సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఎస్ఎస్-ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కంచర్ల ఉపేంద్ర, సుబ్బలక్ష్మి, సునీత నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎస్‌వి.పసలపూడి దర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంటుందని అన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు
- డిఎస్‌పి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-నక్కపల్లి:పండగలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని డిఎస్‌పి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరి శీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొత్త అమావాస్య, పండగల సందర్భాల్లో అసాంఘిక కార్యకలాపాలు, అసభ్య డాన్సులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాత్రి వేళలో గస్తీ నిర్వహణ, వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శిరీష పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని లింగం పేట గ్రామంలో శనివారం ఆంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. గ్రామంలో చేబ్రోలు మల్లేశ్వరరావు, గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శనివారం పురోహితుల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తుల భాగస్వామ్యంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత పాల్గొన్నారు.